

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం 11 జనవరి 2026 6 పేజీలు



# ప్రాణాలు తీస్తున్న చైనా మాంజ..



**- గాల్లో కలుస్తున్న ప్రాణాలెన్నో..**

**- చైనా మాంజతో ప్రమాదం..**



సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:
ఒకప్పుడు పతంగుల పండుగొస్తుందంటే అందరూ సంతోషపడేవారు. కానీ ఇప్పుడు దానికితోడు భయం కూడా వెంటాడుతోంది. ఎందుకంటే గాలిపటాలు ఎగుర వేయడం సంబురమే అయినా, వాటికోసం ఉపయోగిస్తున్న చైనా మాంజా మనుషుల, జంతువుల, పక్షుల ప్రాణాలు తీస్తోంది. ఏటా ఎంతోమంది గాయపడుతున్నారు. అందుకే పిల్లలు పతంగీ కావాలంటే తల్లిదండ్రులు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కారణం గాలిపటాలతోపాటు మాంజా కావాలంటారు. ఇప్పించకుండా ఉందామంటే మారాం చేస్తుంటారు. పోనీ షాపుల్లో, మార్కెట్లో దొరకకుండానైనా ఉంటే, దొరకట్లేదని చెప్పడానికి వస్తుంది. కానీ ఎక్కడ చూసినా విచ్చల విడిగానో, సాటు మాటుగానో చైనా మాంజాను అమ్ముతూనే ఉంటారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
ఇందూరు నగర అభివృద్ధిని లక్ష్యంగా శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కార్యాలయంలో పబ్లిక్ &హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ నగరంలో చేపడుతున్న పలు కీలక అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షంచి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అమృత్ పథకం--2 కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరియు మ్యాన్‌హోల్స్ పనులను నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన అన్ని నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి,త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. UFIDC ఫండ్ (60 కోట్లు) కింద :ప్రతి డివిజన్‌కు కోటి చొప్పున అభివృద్ధి మరియు మరమ్మతు పనుల కోసం టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, నాణ్యమైన సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలు, కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు.రామర్తి చెరువు సుందరికరణ:రామర్తి చెరువు సుందరికరణ పనులను వేగవంతం చేసి,ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు .ప్రజా అవసరాలను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని,బాధ్యతాయుతంగా, చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు మరియు అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు.ఇందూరు నగర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షమమే ఆశయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, ఇంచార్జి మున్సిపల్ ఈఈ నాగేష్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ అధికారులు పాల్గొన్నారు.



## పేదల సంక్షమానికి అధిక ప్రాధాన్యం

### - ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



సూర్య బాన్సువాడ రూరల్
పేదల సంక్షమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణం లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో శనివారం నియోజ కవర్గంలోని తొమ్మిది మండలాలకు చెందిన లబ్ధి దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియో జక వర్గంలో 341 మంది లబ్ధి దారులకు 1.10 కోట్ల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.బాన్సువాడ మండలానికి 73, బీర్కూరు మండలానికి 41, నసుల్లాబాద్ మండలానికి 31, కోటగిరి 23, పోతంగల్ 35, రుద్రూర్ 36, వర్ని 43, చందురు 19, మోస్రా మండలానికి 34 ఇతర 6 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపి ణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, బీర్కూరు, వర్ని, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్యామల, సురేష్ బాబా, హనుమంతు,నాయ కులు ఎజాజ్, నార్ల సురేష్, మోహన్ నాయక్, జంగం గంగాధర్,మధుసూదన్ రెడ్డి, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలి

### - సావిత్రిబాయి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - రూరల్ ఎంఎల్ఏ డాక్టర్ భూపతిరెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:
నిజామాబాద్ జిల్లా బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ పురస్కారాలు 2026 కార్యక్రమం శనివారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు.0-3 ఏళ్ల చిన్నారులకు పౌష్టికాహారం, ప్రీ-ప్రైమరీ స్కూళ్ల ఏర్పాటు, యువత కోసం స్కిల్ యూనివర్సిటీ, మహిళల కోసం మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ప్రభుత్వ సంకల్పమని అన్నారు. గేమ్స్, జోన్-స్థాయి టోర్నమెంట్ల ద్వారా యువతను ఆరోగ్యవంతంగా ఉంచే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా, కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రభుత్వ స్కూళ్లు ప్రైవేటు (మిగతా 2లో)



# ప్రాణాలను తీస్తున్న చైనా మాంజ..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
అంతెందుకు డిసెంబర్ 26, శనివారం కూడా మేడ్చల్ జిల్లా, కీసరలోని మల్లికార్జున్ నగర్లో చైనా మాంజాతో మెడకు తగిలి ఓ యువకుడి గొంతు కోసుకుపోయింది. ఇక ముందు దారుణాలెన్ని చూడాల్సి వస్తుందో మరి..!

**- గాల్లో కలుస్తున్న ప్రాణాలెన్నో..**
చైనా మాంజాతో ప్రతీ సంవత్సరం భారత దేశంలో ప్రమాదాలు, మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. రాష్ట్రం లోఎన్నో ఘటనలు జరిగాయి. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సమయంలో ఇవి మరింత ఎక్కువగా జరుగుతుంటాయి. 2020-2025 వేలాదిమంది చైనా మాంజావల్ల గాయపడ్డారు.

**- ఎందుకంత ప్రమాదకరం..?**
నిజానికి చైనా మాంజా మారణాయుధంతో సమానం.ఎందుకంటే అది ప్రాణాలు తీస్తుంది.



సింథటిక్ నైలాన్ లేదా ప్లాస్టిక్ తాడుతో తయారు చేసే ఈ గాలిపటాల దారాలకు తయారీ సమయంలో పొడి గాజు ముక్కలు,మెటల్ పౌడర్ లేదా ఇతర పదునైన రసాయనిక పదార్థాలతో కూడిన పూత పూస్తారు. దీంతో అది గట్టిగా, పదునుగా తయారవుతుంది. కత్తికంటే కూడా సులభంగా మానవుల, పక్షుల, జంతువుల ప్రాణాలు తీయగలదు. అంతేకాకుండా. మాంజా నాన్-బయోడిగ్రేడబుల్(కుళ్లిపోని)గా ఉండటం వల్ల పర్యావరణానికి కూడా హానికరం. సాధారణంగా గాలిపటాల పోటీల్లో ఇతరుల గాలిపటాలను కత్తిరించడానికి దీనిని ఉపయోగిస్తుంటారు. కానీ ఆ సందర్భంలో తెగిన మాంజా గాలిలో తేలుతూ లేదా చెట్లపై, తీగలపై, బిల్డింగులపై, రోడ్ల పై పడి మనుషులు,పక్షుల ప్రాణాలకు ప్రమాదంగా మారుతుంది. గొంతుకు, కాళ్లకు చుట్టుకొని ఏటా ఎన్నో పక్షులు మరణిస్తున్నాయి. చైనా మంజాపై ప్రభుత్వాలు నిషేధం విధించినప్పటికీ అమలు విషయంలో కఠినంగా వ్యవహరించడం లేదన్న విమర్శలున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ 2023, సెక్షన్ 223 ఎవరైనా మాంజా అమ్మినా, వాడినా రూ.5000 జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష కు అర్హులు కానీ అది అమలు కావడం లేదు.

# మానవత్వానికి నిలువెత్తు రూపం ద్రోణవల్లి

**సూర్య బాన్సువాడ.**
బాన్సువాడ నియోజకవర్గంలో ద్రోణవల్లి సతీష్ అనే పేరు వినగానే సేవా గుణం గుర్తు కొచ్చేలా ఉంటుంది. పేదల కష్టం చూస్తే చలించిపోయే హృదయం,ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే స్వభావం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి.మల్లాపూర్ గ్రామానికి చెందిన సతీష్ గతంలో జెడ్పిటిసి సభ్యుడిగా సేవలందించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవే ధ్యేయంగా ముందు కుసాగడంఆయనప్రత్యేకత.బీర్కూరు మండలం వీరాపూర్ దుబ్బ గ్రామానికి చెందిన ప్లహద్ అనే యువకుడు ఇటీవల తీవ్ర మనో వేదనతో ఆత్మ హత్యకు పాల్పడ్డారు.ముగ్గురు ఆడ పిల్లలు ఉండగా,భార్య మరో సారి గర్భవతిగా ఉండటంతో మళ్లీ ఆడపిల్ల పుడుతుందనే భయంతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని గ్రామస్తులు చెబుతున్నారు.విషాదకరం ఏమిటంటే, నాలుగో కాన్పులో కూడా ఆడపిల్లే



పుట్టింది.ఈ దుర్ఘటనతో తండ్రి లేని చిన్నారులు, భర్తను కోల్పోయిన ఆ మహిళ పరిస్థితి తెలుసు కున్న సతీష్ వెంటనే స్పందించారు. శనివారం స్వయంగా గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంచెప్పారు .కేవలం మాటల తోనే కాక,ఆచరణలో సహాయం చేసి తన మానవ త్వాన్ని చాటుకున్నారు. కుటుం బంలోని పెద్ద కుమార్తె స్నేహ పేరున రూ.11,000 ఫిక్స్డ్ డిపాజిట్ చేయించారు.ఈ డిపాజిట్ బాలిక కు 22 సంవత్సరాల తర్వాత వడ్డీతో సహా అందే లా ఏర్పాటుచేశారు.ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి కూడా స్పందించి,రెండో కుమార్తె పేరున మరో రూ.11,000 డిపాజిట్ చేయాలని సతీష్కు సూచించి ఆ మొత్తాన్ని పంపించారు.ఈ సహాయంతో ఆ కుటుంబానికి కొంత భరోసాక లిగింది.ఆపదలో ఉన్నవారిని చూసి స్పందిం చడమే కాదు,వారి భవిష్యత్తుకు భద్రత కల్పించేలా ముందడుగు వేయడం సతీష్ సేవా తత్వానికి నిదర్శనం. రాజకీయాలకు అతీతంగా మానవత్వమే పరమావధిగా భావించి సేవ చేసే ఇలాంటి వ్యక్తులు సమాజంలో కోటిలో ఒకరేనని స్థానికులు అభి ప్రాయపడుతు న్నారు.పేదల కన్నీరు తుడిచే ఈ సేవా గుణమే ద్రోణవల్లి సతీష్ను నిజమైన ప్రజా నాయకు డిగా నిలబెడుతోంది.

## మున్సిపల్ లో మళ్ళీ పాగా వేయాలి

**- కార్యకర్తలు కష్టపడి పని చేయాలి**

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో జరిగే మున్సిపల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా BRS పార్టీ కామా రెడ్డి, నిజామాబాద్ జిల్లాల అధ్యక్షు లు యంకె ముజీబోద్దీన్, ఆశన్న గారి జీవన్ రెడ్డి మరియు ఉమ్మడి కామారెడ్డి - నిజామాబాద్ జిల్లాల నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు ఒ పార్టీ నియోజకవర్గాల ఇంచార్జ్ ల తో తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరియు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు గార్లు ఈరోజు హైదరాబాద్ లోని తన నివాసంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు నాయకులను, కార్యకర్తలను సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారులి ఇట్టి సమావేశానికి రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, బిగాల గణేష్ గుప్తా, షకిల్, నల్లమడుగు సురేందర్, మాజీ మీాజ వి గంగాధర్ గౌడ్, మాజీగ్రౌజ బాజిరెడ్డి జగన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను విమర్శించే అర్హత లేదు

**-గంపను ఓడించే శక్తి కాంగ్రెస్ కు లేదు**

**సూర్య- బిక్కనూర్**



మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించే అర్హత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డికి లేదని,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భీమ్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేత గంప గోవర్ధన్ అని, నాలుగుసార్లు మీ నాయకుడైన షబ్బీర్ అలిని ఓడించిన విషయం మర్చిపోయి అవాకులు చవాకులు పేలడం మానుకోవాలన్నారు. భీమ్ రెడ్డి లాంటి నాయకుడి వల్లే మీ నాయకుడికి చెడ్డ పేరు వస్తుందని, రాజకీయాలలో హుందాగా మాట్లాడడం నేర్చుకోవాలని,మీ పార్టీలో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల లింబాద్రి, దయాకర్ రెడ్డి లను అడిగి తెలుసుకోవాలని భీమ్ రెడ్డికి హితువు పలికారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు అందే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇంటి విషయాలపై భీమ్ రెడ్డి మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి,పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, బస్వాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ మద్ది స్వామి, మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సరస్వతి ప్రభాకర్, అంబల్ల మల్లేశం, బోడ నరేష్, బిక్షపతి, పైతరి స్వామి, గంగల రవీందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలి

(మొదటి పేజి తరువాయి)

స్కూళ్లకు పోటీగా నిలుస్తున్నాయని, పదో తరగతి ఫలితాల్లో శాతానికి శాతం ఉత్తీర్ణత రావడం గర్వకారణమని అన్నారు.మహిళలకు వడ్డీరహిత రుణాలు, ఉపాధ్యాయ నియామకాలు, గృహ నిర్మాణ పథకాలపై ప్రభుత్వ కట్టుబాటు కొనసాగుతోందని వెల్లడించారు.కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, నాయకులు నరాలు సుధాకర్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీఈఓ అశోక్, మాజీ జెడ్పీ చైర్మన్ విట్టల్ రావు, కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న, రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య బోధన్**



లయన్స్ క్లబ్ ఆఫ్ శక్కర్ నగర్, ఉషోదయ డిగ్రీ కళాశాల, ఉషోదయ విద్యాసంస్థలు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాదు శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం తలసేమియా చిన్నారుల సహాయార్థం రక్తదాన శిబిరం చిన్న మావంది ఖుర్దు గ్రామంలో నిర్వహించారు. రక్త దాన శిబిరం లో యాభై మంది కి పైగా రక్తదాతలు ముందుకు వచ్చి రక్తం ఇచ్చారు.కార్యక్రమంలో బోధన్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సార్, ఉషోదయ విద్యా సంస్థల డైరెక్టర్ లయన్ సూర్య ప్రకాష్, లయన్ దుష్యంత్, ఉషోదయ ప్రిన్సిపాల్ గంగాధర్, క్లబ్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ డోలే, కార్యదర్శి విష్ణు, ట్రెజరర్ నేత సొలొమోను, నేషనల్ సర్వీస్ స్కీం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీకాంత్, సర్పంచ్ శ్రీరాం శ్రీనివాస్, ఉప సర్పంచ్ సంజీవ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు పడగల్ విద్యార్థి ఎంపిక

**సూర్య వేల్పూర్**



రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ పోటీలలో పడగల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గుర్రం ఇందు లతా తన ప్రతిభను కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కామారెడ్డి లోని రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించగా పడగల గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ లో పదవ తరగతి చదువుతున్న గుర్రం ఇందు లత ప్రదర్శించిన నాన్ ఓవర్ ఫ్లోయింగ్ బౌల్స్ ప్రాజెక్టు జాతీయస్థాయికి ఎంపికైంది. ఇందులో 33 జిల్లాలకు చెందిన విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించినారు. అయితే ఇందులో ప్రతి జిల్లాకు ఒకరు చొప్పున 32 మంది విద్యార్థులు మన రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దీనికి గైడ్ టీచర్ గణిత ఉపాధ్యాయులు కే శంకర్ వ్యవహరించారు. కామారెడ్డి లో జరిగిన ఇట్టి ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పాఠశాల విద్యా డైరెక్టర్ నికోలస్, కామరెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థిని అభినందించారు. అలాగే విజేతలకు మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## మానవత్వం చాటిన పోలీస్ కానిస్టేబుల్ సంజీవ్ రావు, సంజీవ్ రాజ్

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనిత అనే మహిళా కు అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ముకుందు గారి సంజీవరావు గారి సహకారంతో వారికీ కావాల్సిన ఓ పాజిటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు మరియు రక్తదాత కానిస్టేబుల్ సంజీవరావు గారికి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలు చలో ఖమ్మం పిలుపునిచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. నాలుగో రోజు ప్రచార జాత శనివారం రోజున దోమకొండ మండలం. మరియు బిక్నూర్ మండలం. చేరడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా పెరిగిన ధరలను నియంత్రించాలని. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని. ఎరువుల ధరలను తగ్గించాలని. రైతులకు బీడీ కార్మికులకు పని భద్రత కల్పించాలని. స్వామినాథ కమిటీ సిఫార్సు ప్రకారం కనీస గిట్టుబాటు ధర కల్పించాలని 44 చట్టాలను నాలుగు చట్టాలుగా రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వము తీసుకువస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ కల్పన ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వ కళాశాల పాఠశాలల్లో




ఉపాధ్యాయులను లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని. గ్రామాల్లో కరువు పనిని అమలు చేయాలని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెరిగిన నిత్యవసర ధరలు పెట్రోల్ గ్యాస్ డీజిల్ తగ్గించాలని అదేవిధంగా ప్రైవేట్ పరమైన బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే విమాన ఉత్తరంగా సంస్థలను కాపాడాలి వారన్నారు అదేవిధంగా ప్రజలకు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇండ్లు పింఛన్లు రైతు బీమా రైతు బంధు ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని వారన్నారు అనంతరం చలో ఖమ్మం 18వ తేదీన జనవరి 5 లక్షల సిపిఐ పార్టీ కార్యకర్తలతో భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా ఎన్నికలు ఇచ్చిన ఆవులను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున సిపి ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. దోమకొండ మండల బిక్కనూ ర్. మండల సిపిఐ నాయకులు. మల్లేష్ ఎం ఈశ్వర్ రాజమణి గంగవ్వ సిద్ధ రాములు ఎల్లయ్య. మైపాల్ రాజయ్య మాధవి లక్ష్మ హేమలత గంగాధర్ నరసయ్య ఈ జాత కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య- బిక్కనూర్**



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి పై మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు అందే దయాకర్ రెడ్డి, తునికి వేణు, కోడూరి సాయి గౌడ్, మద్ది స్వామి, సరస్వతి ప్రభాకర్, అంబల్ల మల్లేశం, బోడ నరేష్, బిక్షపతి, పైతరి స్వామి పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అర్చక ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**సూర్య రాజంపేట**



నిజామాబాద్-కామారెడ్డి ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగుల సంఘం ఎన్నికలు మాజీ అధ్యక్షుడు నాయకం రాములు ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నిజామాబాద్‌కు చెందిన ఆంజనేయులు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మకరంద్, వేణు, కన్వీనర్‌గా రఘునాథ్, ప్రధాన కార్యదర్శిగా వి. నరసింహాచార్యులు, సహ అధ్యక్షుడిగా కే. సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి. పరంధామాచార్యులు, సభ్యులుగా రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఆలయాల అర్చకులు, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**- అధ్యక్షులుగా దొడ్లి మోహన్**



**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దొడ్లి మోహన్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి దశరథ్, ఉపాధ్యక్షులుగా మోతి రామ్ నాయక్, సురేష్ గౌండ, నర్సింలు, సహకార దర్శులుగా ఉప్పల సాయిలు, మధు, బన్సీలాల్ తోపాటు 12 మంది సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల పక్షన పోరాటాలు చేసి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని ఉపాధ్యక్షులు మోతి రామ్ నాయక్ తెలిపారు.

# ఉప సర్పంచ్ ను సన్మానించిన సంఘ సభ్యులు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో ఉప సర్పంచ్ గా గెలుపొందినటువంటి చీలం మానస రాకేష్ రెడ్డి దంపతులను గ్రామానికి చెందిన మోటాడి రెడ్డి సంఘ సభ్యులు తెలంగాణ సన్మానించారు. శనివారం మండల కేంద్రంలోని శివాలయ ఆవరణంలో మోటాడి రెడ్డి సంఘ సభ్యులు కలిసి ఉప సర్పంచ్ దంపతులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, గ్రామ సమస్యల పరిష్కారంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటాడి రెడ్డి సంఘం నాగభూషణ్ రెడ్డి, బాబు ఖాన్, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, లింగారెడ్డి, గంగారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా బాటతో రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కారం

**-సర్పంచ్ తహసీన్ షరీఫ్**

**సూర్య లింగంపేట్**




రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తుందని నల్లమడుగు గ్రామ సర్పంచ్ తహసీన్ షరీఫ్ అన్నారు.శనివారం లింగంపేట్ మండల విద్యుత్ అధికారులతో కలసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో ప్రధాన వీదులగుండ ర్యాలీగా వెళ్లి విద్యుత్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకరావాలని సర్పంచ్ గ్రామ ప్రజలకు సూచించారు .లైన్ మెన్ రాజేష్ మాట్లాడుతూ క్షత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసమే ప్రజా బాట నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 నెంబరకు సంప్రదించలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం కొత్తపెల్లి ఎన్ గ్రామంలో సర్పంచ్ నూతల విజయ కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్మూర్ అమర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జ్వరం, బీపీ, షుగర్, ఎముకల వైద్య నిపుణులు మరియు స్త్రీ వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉచితంగా మందులను అందజేయబడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరువినియోగించుకోవాల్సిందిగా తెలిపారు గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇట్టి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# టైక్వాండో జాతీయ స్థాయికి ఎంపికైన నిజామాబాద్ అమ్మెచ్యూర్ టైక్వాండో అసోసియేషన్ క్రీడాకారి సాయి ప్రసన్న

**సూర్య ఇందూర్**



ఈనెల 13 నుంచి 15 తారీకు న న్యూఢిల్లీలో జరగబోయే తైక్వాండో నేషనల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైనటూ నిజామాబాద్ అమ్మెచ్యూర్ టైక్వాండో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. సబ్ జూనియర్ అండర్ 32 వేట్ కేటగిరి లో స్టేట్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించి ఇప్పుడు జరిగే మిషన్ కి ఎంపికైనట్లు తెలిపారు జాతీయ స్థాయిలో కూడా సాయి ప్రసన్న బంగాళా పథకం సాధించి మన నిజాంబాద్ కి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

# రోడ్డు భద్రతపై వాహనాల డ్రైవర్లకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**



రోడ్డు భద్రత మాసోత్సావాలలో భాగంగా శనివారం జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇర్షాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు రాత్రి సమయంలో జాతీయ రహదారి లపై తమకు కేటాయించిన ట్రాక్ వేల పక్కన పడుకోవాలని, మద్యం సేవించి వాహనాలను నడపడాలని, వాహనాలను ఎప్పటికప్పుడు పరీక్షించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ దుర్గాప్రసాద్, ప్రకాష్, రవాణా శాఖ అధికారులు, వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# డిపో 1 లో ముగ్గుల పోటీలు

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా బీసీ కామిటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిజామాబాద్ 1 డిపోలో నిర్వహించడం జరిగినది అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి, ఇవ్వడం జరిగింది, అందులో పాల్గొన్న మిగత మహిళమనులకి కూడా కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అన్ని డిపో లో మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు, జిల్లా బీసీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**

ముప్కాల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగులతో కూడిన ముగ్గుల పోటీలను నిర్వహించగా, పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా చిన్నారులు హరిదాసుల వేషధారణలో అలరించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చావన్ రాజేందర్ మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కోటా ప్రవీణ్ వైస్ ప్రిన్సిపల్ చావన్




రాజేందర్ డైరెక్టర్లు నర్సయ్య, రాజేందర్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ లైన్లకు దూరంగా...సురక్షతంగా సంక్రాంతి జరుపుకోండి

**- టిజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ రవిందర్ విజ్ఞప్తి**

**సూర్య కామారెడ్డి టౌన్**

Kamareddy సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ రవిందర్ గారి సూచనలు. సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం ఒక సంప్రదాయమని, అయితే ఈ వేడుకల్లో విద్యుత్ పరికరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఖుఖ్ఝితీవసఎ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గారు R Ravinder తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణాపాయంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి సెలవులు 10 నుంచి 16 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వినియోగదారులు మరియు చిన్నారులు పాటించాల్సిన

**ముఖ్యమైన జాగ్రత్తలు:**

1) గాలిపటాలను కేవలం ఖాళీ ప్రదేశాల్లో, మైదానాల్లో మాత్రమే ఎగురవేయండి. విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లు, సబ్స్టేషన్ల వద్ద




పతంగులు ఎగురవేయడం అత్యంత ప్రమాదకరం. 2) పక్షలకు మరియు మనుషులకు హాని చేసే, విద్యుత్ వాహకత కలిగిన 'చైనా మాంజా'ను అస్సలు వాడకండి. ఇది తెగకపోవడమే కాకుండా లైన్లు బ్రేక్ డౌన్ అవ్వడానికి కారణమవుతుంది. 3) గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంటే, దానిని కర్రలతో లేదా ఇనుప పైపులతో తొలగించే ప్రయత్నం అస్సలు చేయవద్దు. దానిని లాగడం వల్ల తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. 4) ప్రహరీ గోడలు లేని మేడలపై లేదా బాల్కనీల నుండి పతంగులు ఎగురవేయడం వల్ల కింద పడే ప్రమాదం ఉంది. కావున మేడలపై ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడని అన్నారు . డాబాల కు సమాంతరంగా విద్యుత్ లైన్ లు ఉండే అవకాశం ఉంటుంది కనుక డాబాల పైకి వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడని ప్రమాదకరం అన్నారు . 5) పిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు పెద్దలు పర్యవేక్షంచాలి. తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా పిల్లలను నియం త్రించాలి. 6) ఒకవేళ విద్యుత్ వైర్లపై పతంగు లు/మాంజాలు చిక్కుకున్నా లేదా విద్యుత్ వైర్లు తెగి కింద పడినా, వాటిని తాకకుండా వెంటనే ఈ క్రింది టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించండి: 1912 లేదా మీ సమీప విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించండి. వినియోగదారుల శ్రేయస్సు కోసమే విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తోంది. విద్యుత్ నిబంధనలు పాటించి పండుగను ఆనందంగా జరుపుకోండని ఈ సందర్భంగా వివరించారు.

# మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ మహోత్సవం

**సూర్య ఇందూరు**

మాలలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి విజయం సాధించినప్పుడే మాల జాతి అనుకున్న ఆశయాలు లక్ష్యాలు మాల మహానాడు రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు చెరుకు రామచందర్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోఎస్ శనివారం జిల్లా మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాల సర్పంచులుగా,ఉప సర్పంచ్లు గా వార్డు మెంబర్లుగా విజయం సాధించిన వారికి ఆత్మీయ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఆయా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన మాల సర్పంచులు 58, ఉపసర్పంచులు గా ఆరుగురుని,వార్డు మెంబర్లుగా 13 మందిని గెలిచిన తమ జాతి బిడ్డలకు సన్మానించుకోవడం ఎంతో కారణంగా



ఉందని ఆయన అన్నారు.ఇది శుభ పరిణామమని, జిల్లావ్యాప్తంగా 50 శాతం మన మాల జాతికి చెందినవారు గ్రామపంచాయతీ సర్పంచులుగా గెలవడం సంతోషకరమైన విషయం అన్నారు ఇదే స్ఫూర్తితో ప్రతి ఎన్నికల్లో మానజాతి కి చెందిన మాలలు అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా తమ ప్రతిభను చాటి తామేంటో చాటి చెప్పడం సంతోషంగా ఉందన్నారు.మాల సోదరులందరూ ఒకటై ఒకటి గుర్తుంచుకోవాలని రాజకీయాల్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నామని ఎవరూ తొక్కి వేస్తె మనము కుంగి పోకుండా మనలో చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు.వార్డు స్థాయి నుండి రాష్ట్రపతి పదవీ వరకు మన మాల జాతి వారు ఎదిగినప్పుడే మాలల హక్కులను సాధించవచ్చని అన్నారు.మాల మహానాడు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు రామచందర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కమిటీ అధ్యక్షులు సక్కీ విజయ్,మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభంజన్,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారం,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి,మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,రేంజర్ల రాజేష్,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్

**సూర్య మాక్లూర్**

మండలంలోని మెట్పల్లి గ్రామ సర్పంచ్ పద్మవిజయ్ రావు ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం శాలువాతో సన్మానించారు.గ్రామానికి అవసరమైన నిధులు మంజూరు చెపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి,ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహెర్ బిన్ హందాన్,మాక్లూర్ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు,మాజీ విండో ఛైర్మెన్ దయాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకంగా చక్కటి ముగ్గులు వేశారు

**- రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



విద్యార్థినీలు సాంప్రదాయ ముగ్గులతో పాటు సృజనాత్మకంగా నూతనత్వం ప్రతిబింబెంచేలా ముగ్గులు వేసారని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి ఆర్కే డిగ్రీ కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్కే ,ఎస్ ఆర్ కె, వి ఆర్ కె కళాశాలల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ లాంటి ఆపరేషన్ సింధు లాంటి అంశాలతో చక్కటి ముగ్గులు వేశారని అభినందించారు. ముగ్గులు వేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మాయిలందరూ ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే కళాశాల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్, ప్రిన్సిపాల్ దత్తాద్రి రావు, నవీన్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, తిరుపతిరెడ్డి, శంకర్, మహిళా ఆధ్యాపకులు, పూర్ణిమ, శ్రీవాణి, మీనా బాయి, మమత, ప్రవళిక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థను బలోపేతం చేయడానికి సహకరించాలి

**- సర్పంచ్ ధర్మ తేజ**

**సూర్య,బీర్కూర్**



జిల్లా పరిషత్ పాఠశాల లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు పూర్వ విద్యార్థులందరూ సహకరించాలని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ద్వారం మరమ్మత్తుల కొరకు తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని ఆయన తెలిపారు. ప్రహరీ గోడ ఎత్తు తక్కువగా ఉండడంతో ఆకతాయిలతో పాఠశాల ఆవరణ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి ప్రధాన ద్వారానికి, అలాగే ప్రహరీ గోడకు అవసరమైన నిధులను ఉపాధ్యాయుల సమక్షంలో పనులు ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. పూర్వ విద్యార్థులు కూడా కొంతమంది ముందుకు రావడంతో దాతల సహకారంతో పనులను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, శివ, రాజు, అనిల్,వెంకటి,రాజు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,బీర్కూర్**



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని బీర్కూరు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మండల వ్యాప్తంగా మంజూరైన 8,74,500 రూపాయలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు, ఏఎంసీ వైస్ చైర్మన్ యామరాములు, ఉప సర్పంచ్ పరమేష్, నాయకులు శశికాంత్ ,మేకల విట్టల్,బసవరాజ్, ఆవారీ గంగారం,ప్రశాంత్,భాస్కర్ తదితరులు ఉన్నారు.

# వాసవి హైస్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి వేడుకలు

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని వాసవి హైస్కూల్లో సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. పండుగ వాతా వరణం ప్రతిఫలించేలా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు ,పూలతో సుందరంగా అలంకరించారు.పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేడు కలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు కాగితపు గాలిపటాలను ఎగురవేసి తమ ప్రతిభను ప్రదర్శించారు.భోగి,సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్య తను తెలియజేసేలా విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ,సాంస్కృతిక కార్యక్ర మాలుఅందరినీ ఆకట్టు కున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ ప్రతినిధి మోటమర్రి సంధ్యారాణి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే "మాతృదేవోభవ ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ"అనే సూక్తులను అనుసరిస్తూ పెద్దల ను గౌరవించాలని,మన సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత భావి భారత పౌరులైన విద్యా ర్థులపై ఉందని తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మశ్వేత, కరస్పాండెంట్ పాలకుర్తి విజయ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో సంక్రాంతి సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాలు పొంగించి, చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థినీలకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. బాలురులకు గాలిపటాల పండుగను ఏర్పాటు చేశారు. విద్యార్థులు హరిదాసుల వేషాలతో అలంకరించారు.బసవన్నల నాటకాలతో విద్యార్థులు అలరించారు. బోగి మంటలు వేసి, ఆట పాటలతో అలరించారు. అనంతరం రంగురంగులతో ముగ్గులు వేసిన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ సిద్ధార్థ విద్యాలయంలో చదువుతోపాటు, క్రీడలు, మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలిసేలా ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సహకరించిన విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, సిబ్బంది మోహన్ గౌడ్, రవి, బాబు,సర్దార్ పాషా, భాస్కర్, పిఈటి బీరయ్య, కల్పన,శైలజ,స్వాతి, శ్రీవాణి,సంధ్య,సురేఖ, హరిత, నస్రీన్, స్వర్ణలత, మమత, భవాని,సుప్రియ, దీపిక,అక్షయ,రేఖ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టైమ్ పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా కేంద్రం వినాయక్ నగర్ లోని టైమ్ పాఠశాలలో శుక్రవారం క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసన్ని అందిస్తాయని అన్నారు. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. టైమ్స్ స్కూల్ కరస్పాండెంట్ వినోద్ గౌడ్, ప్రిన్సిపాల్ యామిని, సామాజిక కార్యకర్త గురుచరణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజుల శక్తి రాష్ట్రమంతా తెలిసింది

**- కామారెడ్డి ముదిరాజ్ సంఘ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రమణారెడ్డి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

2023 నవంబర్ అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో కామారెడ్డి ముదిరాజుల శక్తి రాష్ట్రమంతా దేశమంతా తెలిసిందని ముదిరాజుల ఐక్యత తో వినూత్న తీర్పు కామారెడ్డి లో వచ్చిందని ఆ తీర్పుతో ముదిరాజుల శక్తి దేశం, రాష్ట్రమంతటా రుజువైందని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చెప్పారు. శనివారం నాడు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం భవనంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే సొంత నిధులతో సదర్ సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇచ్చారు. అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత గొప్పదన్నారు. గత 2023 అసెంబ్లీ జనరల్ ఎన్నికల్లో కామారెడ్డిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను ఓడించారని తనను 7 వేల మెజారిటీతో గెలిపించారని తన జీవితంలో మర్చిపోలేని విషయమని ఎమ్మెల్యే రమణారెడ్డి గుర్తు




చేసుకున్నారు. కామారెడ్డి పట్టణం ముదిరాజ్ సంఘం కి సుమారు 30 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు, ఫర్నీచర్ కు సామాగ్రికి సహకరించానని మళ్లీ ఏ అవసరం వచ్చినా తాను నెరవేర్చుతానని చెప్పారు. ముదిరాజులు సంఘటితం కావాలని ఆకాంక్షించారు. ముదిరాజులను బిసి-డి నుండి ఏ గ్రూపులోకి మార్చుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని నెరవేర్చాలని కామారెడ్డి ఎమ్మెల్యే పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గ ముదిరాజుల కు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే రమణారెడ్డి అన్నారు. ముదిరాజులు పౌరుషము గలవారని మాట ఇస్తే వెనక్కి రారని, మాటకు కట్టుబడి ఉంటారని బిజెపి ఎమ్మెల్యే చెప్పారు. యువతకు ఉపాధి లేక జీవన సమస్య ఎదురవుతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి మాసంలో వస్తున్నాయని, సదర్ సంఘం సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పట్టణ ముదిరాజ్ సంఘానికి మరిన్ని నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ముదిరాజులు బిజెపికి సహకరించాలని కోరారు. కామారెడ్డి నియోజకవర్గంలో ముదిరాజులు అత్యధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్య రంగాల్లో ముదిరాజులు ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాదే బాలరాజు , ప్రధాన కార్యదర్శి సునుగురి భాను ప్రకాష్, ఉపాధ్యక్షుడుబట్టు శ్రీనివాస్, పుప్పాల రామచంద్రం,చిట్యాల రమేష్, పిల్లి మల్లేష్, కాకర్ల శేఖర్, చింతల రమేష్, గొలివడ్డ శంకర్, మంద మనోజ్, కాకర్ల ఆశయ, లచ్చోలసత్యం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమిపూజ

**సూర్య బోధన్**



అమ్దాపూర్ గ్రామంలో శనివారం నూతన అంగన్వాడి భవనం భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులైన టిపిసిసి డెలిగేట్ గంగ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నాగేశ్వరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్, ఉప సర్పంచ్ పోతాంకర్ రుమ్మాజీ, గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోశాల గడ్డి వాము దగ్ధం

**సూర్య రెంజల్**

మండలంలోని వీరన్నగుట్ట గ్రామ గోశాల లో ఉన్నటువంటి గడ్డివా ము దగ్ధమైంది. శనివారం హను మాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి గోశాలలో షార్ట్ సర్క్యూట్ తో గోవుల కోసం ఏర్పాటు చేసినటువంటి గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు గమనించి మంటలను చల్లచారు. గోశాలలో గోవులు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు వాపోయారు.

## శివాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని రామేశ్వర శివాలయంలో శనివారం బిజెపి లింగంపేట్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ సోమేశ్వరాలయం1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి జాతీయ రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు లింగంపేట్ రామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు లింగంపేట్ రామేశ్వరాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అర్చన అభిషేకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావ్,జిల్లా ఉపాధ్యక్షుడు హెూటల్ శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు జక్సాని దత్తు రాములు, మండల ఉపాధ్యక్షులు రవి,పట్టణ అధ్యక్షుడు నరేష్,బిజెపి నాయకులు వడ్ల ఎల్లేశం,మోతే మల్లయ్య,భూత్ అధ్యక్షులు బొల్లు గణేష్, శ్రీనివాస్,సంతోష్,కాశీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

**సూర్య బాల్కొండ**

ఇటీవలే జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ నిరటి రాజమణి, ఉప సర్పంచ్ కోట అఖిలేష్ లకు మహిళా సంఘం ఆధ్వర్యంలో బాల్కొండ మండలం బోడేపల్లి గ్రామం లోని మహిళా సంఘ భవనంలో సన్మాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ అభివృద్ధికీ దోహధపడాలని అన్నారు,సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధి పాటుపడుతాం అని అన్నారు, ఈ కార్యక్రమం లో,సీసీ స్వరూపరాణి, సీ ఏ లు భారతి,మంజులత, అధ్యక్షురాలు, లలిత,సుగుణ, లావణ్య ,సుకన్య, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాలు--2026 సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామా రెడ్డి జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు లు నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో స్థానికగ్లానీ బాయ్స్ స్కూల్, చైతన్య, కృష్ణవేణి పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల, సదశివనగర్ విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. సదస్సుల్లో సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి టి. నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్ణ అత్యంత కీలకమని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు, ప్రోత్సాహకాలు గురించి వివరించారు. సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి బి. శ్రవణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు పొందిన అవగాహనను తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు బి. స్నిగ్ధ, బి. శ్రవణ్, కృష్ణ తేజ, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ కు సన్మానం

**సూర్య వేల్పూర్**



వేల్పూరు మండలం పడగల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్ల రాజు,మరియు ఉప సర్పంచ్ గైని నరేందర్ లను పడగల్ గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లాబిశెట్టి భానుచందర్,మండల కార్యదర్శి వుత్తూరు గంగాధర్ (దరి),గ్రామ అధ్యక్షుడు వుత్తూరు శ్రీనివాస్,కార్యదర్శి నోములశరత్,సతీష్,రాజు,మనోహర్,ఉత్తూరు గంగాధర్, రాజయ్య,ఎర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

**సూర్య బాల్కొండ**



ఇటీవలే జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ నిరటి రాజమణి, ఉప సర్పంచ్ కోట అఖిలేష్ లకు మహిళా సంఘం ఆధ్వర్యంలో బాల్కొండ మండలం బోడేపల్లి గ్రామం లోని మహిళా సంఘ భవనంలో సన్మాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ అభివృద్ధికీ దోహధప డాలని అన్నారు,సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధి పాటుపడుతాం అని అన్నారు, ఈ కార్యక్రమం లో,సీసీ స్వరూప రాణి, సీ ఏ లు భారతి,మంజులత, అధ్యక్షురాలు, లలిత,సుగుణ, లావణ్య ,సుకన్య, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించిన భార్యాభర్తలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం హనుమాన్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన భార్యాభర్తలు ఆలకుంట రవితేజ అలకుంట లత అనబడే ఇద్దరు ఆర్మూర్ లోని ఒక ప్రైవేటు వెంచర్ లో ఇద్దరు కలిసి విషం సేవించా రు. గమనించిన స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. వీరికి మూడు నెలల క్రితమే వివాహం జరిగిందని హనుమాన్ నగర్ వాసులు తెలిపారు. పురుగుల మందు సేవించడానికి కారణాలు తెలియ రాలేదని తెలిపారు. వారిద్దరి ని మెరుగైన వైద్యం కోసం నిజాంబాద్ హెూప్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనతో హనుమాన్ నగర్ విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమిపూజ

**సూర్య బోధన్**

అమ్దాపూర్ గ్రామంలో శనివారం నూతన అంగన్వాడి భవనం భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులైన టిపిసిసి డెలిగేట్ గంగ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నాగేశ్వరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరెడ్డి గంగాధర్, ఉప సర్పంచ్ పోతాంకర్ రుమ్మాజీ, గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.10 కోట్లతో కాలభైరవ ఆలయ అభివృద్ధి చేపడతా

**- ప్రతి భక్తుడు అలయ అభివృద్ధికి తన వంతు ఆర్థిక సహాయం అందించాలి**

**- నూతన పాలకవర్గశీ సభ్యులు ఆలయ అభివృద్ధికి నిస్వార్థంతో పనిచేయాలి**

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన కాలభైరవ స్వామి అభివృద్ధికి 10 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేపడుతానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం కాలభైరవ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ఎంతో ప్రాచీన, మహి మాణిత్వం గల చరిత్ర కలిగిన కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతిభక్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధికి



పాటుపడాలని సూచించారు. నూతన పాలకవర్గ సభ్యులు ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పదవులు అనేవి శాశ్వతం కాదని అవకాశం వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి, డిప్యూటీ సీఎం, ఆరోగ్య శాఖ మంత్రి, లా దృష్టికి తీసుకెళ్ళాను నిధుల మంజూరు కి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను ఇక్కడే పెరిగిన పరిసరాలు ఉన్నాయని తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వివరించారు. ఎంతోమంది భక్తులు కాలభైరవుని పూజిస్తారని ఎంతో మహిమలు కలిగిన కాలభైరవుని పూజిస్తే అడ్డంకులు తొలగడమే కాకుండా ఎంతో అభివృద్ధి చెందుతామన్నారు. తమ కుటుంబం కూడా కాలభైరవుడు నీ భక్తుల మేనని అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక కాలభైరవ స్వామి ఆలయం ఉందని అభివృద్ధి చేసి యాత్రికులకు సౌకర్యాలు కల్పిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్గా చింతల శంకర్, ఆలయ కమిటీ సభ్యులను ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు , మాజీ సింగిల్ విండో చైర్మన్లు, ఎల్లారెడ్డి, సదాశివనగర్, రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గిరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, పద్మశాలి సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ జెఎసి పక్షపాత వైఖరిని తెలంగాణ ఉద్యమకారులు ఖండిరచాలి

**- పి. గంగాధర్ గౌడ్ (తెలంగాణ ఉద్యమకారులు)**

**సూర్య బోధన్**



బోధన్ కేంద్రం గా సుదీర్ఘ కాలం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం క్రియాశీలక ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమంలో విథ్యర్థి సంఘాల నాయకులు ఉద్యోగులు ప్రజలు, కుల సంఘాలు కీలకంగా పాల్గోన్నారు. తెలంగాణ వచ్చే వరకు చెప్పులు ధరించకుండా తెలంగాణ కోసం పని చేసిన రవి రాజు, రిటైర్డ్ టీచర్ కోట్టూర్ నర్సింలు దీక్షల వద్ద సమయం కేటాయించిన వారు పై ఇద్దరు తెలంగాణ ఉద్యమకారులు వారు మరణిస్తే జెఎసి నాయకులు వారి కుటుంబాలను పరామర్శించినట్టు గాని వారి సంతాప సభలు పెట్టి నట్టు గాని జరగలేదు. ఇటువంటి పక్షపాత వైఖరిని ఖండిరచాలని తెలంగాణ ఉద్యమ కారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ జెఎసి లు ఎక్కడ లేవు. నాటి తెలంగాణ జెఎసి కన్వీనర్ కోదండరాం సార్ వేరే పార్టీ పెట్టుకున్నారు. ఎక్కడ లేని జెఎసి బోధన్లో ఎందుకు వాడుకుంటున్నారు అలోచించాలని తెలంగాణ ఉద్యమకారులను కోరుతున్నాను. స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ జెఎసిని ఉపయోగించుకునే వారి పట్ల అప్రమత్తం గా ఉండాలని కోరుకుంటున్నాను.

# ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తప్పకుండా నా వంతు కృషి చేస్తా

**- నూతన వైశ్య సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి శ్రీధర్ గుప్తా**

**- వైశ్యుల సంఘం కు అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయి - ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపార వేత్త సిద్ధి శ్రీధర్ గుప్త శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం. అట్టహాసంగా నిర్వహించారు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొని నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిని సన్మానించారు. అనంతరం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో జరిగిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుని ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలం నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఏ అవసరం వచ్చిన మీ ఎమ్మెల్యే మదన్మోహన్ మీకు తోడుంటాడని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం, అధ్యక్షులు, చిన్న సతీష్ గుప్తా, పార్థసారధి గుప్తా,



ఓర భీమయ్య గుప్తా, ఉప్పల రామకృష్ణ గుప్తా, ప్రధాన , గోరంటి సాయినాథ్ గుప్త కోశాధికారిగా మండల కమిటీ కార్యవర్గ సభ్యులందరినీ ఎమ్మెల్యే, మదన్మోహన్ సన్మానించి అభినందించారు. నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్త మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు సంఘం అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తారని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కైలాస్ శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా కార్యవర్గ సభ్యులు మోట్కూరి ప్రభాకర్ గుప్తా ముస్త్యాల సారథి గుప్తా, కొండ శైలేందర్ గుప్తా, తో పాటు ముఖ్య సలహాదారులు వంగపల్లి నాగభూషణం గుప్తా, ముత్యపు వీరేశలింగం గుప్తా, చేన్న లక్ష్మణ్ గుప్తా, మారుతి రావు గుప్తా , కాపర్తి బాలకిషన్ గుప్తా, రాచకొండ రవీందర్ గుప్తా, ముప్పిడి ప్రకాష్ గుప్తా, కార్యవర్గ సభ్యులుగా సిద్ధి చక్రధర్ గుప్తా, ముప్పిడి హరి నారాయణ గుప్తా, మా చిట్టి వెంకటేశం గుప్తా, కూర వీరేశం గుప్తా, నంగునూరు శ్రీనివాస్ గుప్తా, ఆదిమూలం సతీష్ గుప్తా, పడిగలే రమాదేవి గుప్తా, గౌత పద్మ గుప్తా తదితర ,కార్యవర్గ సభ్యులు ఆర్య వైశ్య సభ్యులు పాల్గొన్నారు.

# గాధరి సంజీవ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ కవిత రెడ్డి

**- సతీమణి మృతిపై సంతాపం తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకురాలు**

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాధరి సంజీవ్ రెడ్డి కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ కవిత రెడ్డి పరామర్శించారు. గాధరి సంజీవ్ రెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఈ రోజు వారి నివాసానికి వెళ్లిన డాక్టర్ కవిత రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ దుఃఖకర సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, ఇలాంటి కష్టకాలంలో అందరూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. గాధరి సంజీవ్ రెడ్డి సేవలను గుర్తు చేస్తూ, సమాజ సేవలో ఆయన పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని, ఇలాంటి సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ కవిత రెడ్డి తెలిపారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ

**సూర్య బోధన్**

అమ్దాపూర్ గ్రామంలో శనివారం నూతన అంగన్వాడి భవనం భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులైన టిపిసిసి డెలిగేట్ గంగ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ నాగేశ్వరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ పోరేడ్డి గంగాధర్, ఉప సర్పంచ్ పోతాంకర్ రుమ్మాజీ, గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ను సన్మానించిన సంఘ సభ్యులు

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలో ఉప సర్పంచ్ గా గెలుపొందినటువంటి చీలం మానస రాకేష్ రెడ్డి దంపతులను గ్రామానికి చెందిన మోటాడి రెడ్డి సంఘ సభ్యులు తెలంగాణ సన్మానించారు. శనివారం మండల కేంద్రంలోని శివాలయ ఆవరణంలో మోటాడి రెడ్డి సంఘ సభ్యులు కలిసి ఉప సర్పంచ్ దంపతులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, గ్రామ సమస్యల పరిష్కారంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటాడి రెడ్డి సంఘం నాగభూషణ్ రెడ్డి, బాబు ఖాన్, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, లింగారెడ్డి, గంగారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం కొత్తపెల్లి ఎన్ గ్రామంలో సర్పంచ్ నూతల విజయ కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్మూర్ అమర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జ్వరం, బీపీ, షుగర్, ఎముకల వైద్య నిపుణులు మరియు స్రీ వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉచితంగా మందులను అందజేయబడుతుందని అన్నారు.

## డిపో 1 లో ముగ్గుల పోటీలు

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా బీసీ కామిటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిజామాబాద్ 1 డిపోలో నిర్వహించడం జరిగినది అందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి, ఇవ్వడం జరిగింది, అందులో పాల్గొన్న మిగత మహిళమనులకి కూడా కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగిం ది,ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అన్ని డిపో లో మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు, జిల్లా బీసీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనాల డ్రైవర్లకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**

రోడ్డు భద్రత మాసొత్సావాలలో భాగంగా శనివారం జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇర్షాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు రాత్రి సమయంలో జాతీయ రహదారి లపై తమకు కేటాయించిన ట్రాక్ వేల పక్కన పడుకోవాలని, మద్యం సేవిం చి వాహనాలను నడపడాలని, వాహనాలను ఎప్పటికప్పుడు పరీక్షంచాలని వివరించారు.

## పజా బాటతో రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కారం

**-సర్పంచ్ తహసీన్ షరీఫ్**

**సూర్య,లింగంపేట్**

రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరి ంచడం కోసమే ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తుందని నల్లమడుగు గ్రామ సర్పంచ్ తహసీన్ షరీఫ్ అన్నారు.శనివారం లింగంపేట్ మండల విద్యుత్ అధికారు లతో కలసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో ప్రధాన వీదులగుండ ర్యాలీగా వెళ్లి విద్యుత్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకరావాలని సర్పంచ్ గ్రామ ప్రజలకు సూచించారు .లైన్ మెన్ రాజేష్ మాట్లాడుతూ క్షత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసమే ప్రజా బాట నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 నెంబరకు సంప్రదించలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.